# 18 వ వసంతంలోకి ... సూర్య

www.suryaa.com

## రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

శుక్రవారం 29 నవంబర్ 2024 పేజీలు : 8


### కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన

# మహనీయుడు జ్యోతిబాపూలే



### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 28): అంటరానితనం, కులవివక్షకు వ్యతిరేఖంగా పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపులే నని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. గురువారం మహాత్మా జ్యోతిబాపులే 134 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న జ్యోతిబాపులే విగ్రహానికి కార్యకర్తలతో కలసి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళిలర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందడానికి సత్యశోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేశారన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు చేరవచ్చని పిలుపునిచ్చారని తెలిపారు. భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచి మహిళలు కూడా చదువుకునే అవకాశం కల్పించిన వారు పూలే దంపతులని అన్నారు. దేశంలో బాలికల కోసం ప్రత్యేక పాఠశాలను ప్రారంభించిన మొదటి జంటగా నిలిచిపోయారన్నారు. విద్య ద్వారానే సమాజంలో అభివృద్ధి సాధ్యమని, అందుకే కుల మతాలకు అతీతంగా లింగబేధం లేకుండా అందరికీ విద్య అందాలని ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రఘు, బాల్‌రాజ్‌గౌడ్, ఆంజనేయులు, సత్యం రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకట నర్సింహ్మారెడ్డి, నాయకులు జాకారం చంద్రశేఖర్, రాజు, విజయ్ కుమార్ రెడ్డి, భార్గవ్ కుమార్ రెడ్డి, కొత్తపేట ఉస్మాన్, నలమోని శ్రీధర్, లింగారెడ్డిగూడెం అశోక్, రావుల పెంటయ్య, పసుల బుచ్చయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు గైడ్ లైన్స్

# అంబేద్కర్ ఆశయాలపై గొడ్డలిపెట్టు

- జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 28):ఎస్సీ వర్గీకరణ కు సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ అంబేద్కర్ ఆశయాలపై గొడ్డలిపెట్టుగా మారిందని, రాజ్యాంగ మౌలిక సూత్రాలను దెబ్బకొట్టేలా న్యాయవ్యవస్థలు రాజకీయ ప్రభావితం కావడం దురదృష్టకరమని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా 6లో

# కోటిపల్లిలో మెడి స్టార్ ఆసుపత్రి ప్రారంభం

★ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



కోటపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః కోటపల్లి మండల కేంద్రంలో డాక్టర్ శివ మోహన్ రెడ్డి, డాక్టర్ స్వామి దాస్, డాక్టర్ వెంకటేశ్వర్ల సారథ్యంలో ఏర్పాటు చేసిన మెడి స్టార్ ఆసుపత్రి ని శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు మాట్లాడుతూ... 40 గ్రామాల నుండి ప్రజల రాకపోకలు కొనసాగించే కోటపల్లి మండల కేంద్రంలో అన్ని విధాల వైద్య సేవలు అందించెందుకు మెడి స్టార్ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ప్రారంభానికి ముఖ్య అతిథులుగా హాజరైన గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలకు డాక్టర్ శివ మోహన్ రెడ్డి, స్వామి దాస్, వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు భారీ స్థాయిలో మెడిస్టార్ ఆసుపత్రిని ప్రారంభించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. పలువురు డాక్టర్ శివ మోహన్ రెడ్డి డాక్టర్ స్వామి దాస్ వెంకటేశ్వర్లకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ యూత్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, కోటపల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షులు అంజయ్య, మత్స్య శాఖ మాజీ అధ్యక్షులు బందయ్య, కోటపల్లి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఉప్పరి మహేందర్, పాస్టర్లు రేవ, సమృద్ధి, దేవదాస్, మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్, మాజీ సర్పంచ్ నక్కల విజయలక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ జంగం సంగయ్య, పెద్దేముల్ జడ్పిటిసి ధారాసింగ్, ఎంపీటీసీలు నరసింహారెడ్డి, యువ నాయకులు దినేష్ కుమార్, రాము నాయక్, రమేష్ నాయక్, అక్బరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 28)ః పేదలకు ఆసరాగా సీఎం సహాయనిధి, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిలుస్తున్నాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో మొత్తం 66మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ 44మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం లబ్ధిదారులకు గాను 28లక్షల 61వేల700 విలువ గల చెక్కులు అందజేశామన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....రాష్ట్రంలో అత్యధిక సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేవెళ్ల నియోజకవర్గంలో చేశామన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఎవరో చెక్కులు పంపిణీ చేస్తారని ఆందోళన చెందవద్దన్నారు. క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధికి ఆసుపత్రి పేపర్లు తీసుకువచ్చి ఆన్‌లైన్ దరఖాస్తు చేయించుకోవాలని సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటారన్నారు. లబ్ధిదారులకు ప్రతి నెల చెక్కులు అందజేస్తున్నామన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. సహాయనిధి ఆర్జీదారులకు ఏదైన ఇబ్బంది కలిగితే నా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర పొల్యూష్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, ముడిమ్యాల పీఏసీఎస్‌చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బేగరి రాములు, పడాల రాములు, నవాబుపేట్ మార్కెట్‌కమిటీ చైర్మెన్ గీతాసింగ్‌నాయక్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# చిటిగిద్ద ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

- చిట్టి గిది ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా డి సందీప్ కుమార్ మాదిగ
- ఉపాధ్యక్షులుగా తరుణ్ కుమార్ మాదిగ



నవాబు పేట్ మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః మండల పరిధిలోని చిట్టి గిది గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ వేయడం జరిగిందని ఎంఎస్పి నాయకులు గుట్టకిది రవికుమార్ తెలిపారు. ఎమ్మార్పీఎస్ చిట్టీ గిది గ్రామ కమిటీ అధ్యక్షులుగా డి సందీప్ కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులుగా తరుణ్ కుమార్ మాదిగ, అధికార ప్రతినిధి అటుగల దయాకర్ మాదిగ, సలహాదారులు దయానంద్ మాదిగ, బి రాజు మాదిగ,బి శేఖర్ మాదిగ, పి నరసింహులు మాదిగ, మాదిగ పెద్దల సమిక్షంలో మరియు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి చిట్టి గిది కిష్టయ్య సమిక్షంలో నిర్వహించడం జరిగిందని ఎం ఎస్ పి నాయకులు గుట్ట కింది రవికుమార్ తెలిపారు. దీని ఉద్దేశం ఏమిటంటే మాదిగలు సంఘటితంగా ఉండాలని అదేవిధంగా మాదిగలాకు రావలసిన రిజర్వేషన్ల కోసం మాదిగల భవిష్యత్ తరాల కోసం ఎమ్మార్పీఎస్ పని చేస్తుందని అన్నారు ఎక్కడ మాదిగలకు అన్యాయం జరిగిన ఎమ్మార్పీఎస్ ముందుండి పోరాడుతుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నాగేష్, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు చింతలపల్లి గ్రామంలో 18వ అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వహణ



షామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః మూడు చింతలపల్లి గ్రామంలో చెక్కల సుదర్శన్ గురుస్వామి ఆధ్వర్యంలో 18వ అయ్యప్ప మహా పడిపూజను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఉమ్మడి షామీర్ పేట మండల అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, స్థానిక మాజీ సర్పంచ్ జాం రవి, మాజీ ఎంపీటీసీ నాగరాజ్, వంగ లక్ష్మారెడ్డి, రామిడి శశిధర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, సందీప్ రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## నారపల్లి జంతు కుటుంబ నియంత్ర కేంద్రం

### తుది దశ పనులు పరిశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



నారపల్లిలో జంతు కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని పరిశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 28) : పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలో జంతు కుటుంబ నియంత్రణ కేంద్రం నిర్మాణం తుదిదశ పనులను కమిషనర్ వీరారెడ్డితో కలసి చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి గురువారం పరిశీలించారు. మున్సిపాలిటీ సాధారణ నిధులు రూ.32లక్షలు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.15లక్షలు మొత్తం రూ.47లక్షలతో నిర్మించిన జంతు కుటుంబ నియంత్ర కేంద్రం తుది దశ పనులు పూర్తి చేసుకొని త్వరలో అందుబాటులోకి రానున్నదని తెలిపారు. ఎక్కడా లేనివిధంగా మున్సిపాలిటీలో జంతు కుటుంబ నియంత్రం కేంద్రం నిర్మించడం జరిగిందని, మున్సిపాలిటలో కుక్కల బెడద తప్పనుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజన్ రెడ్డి, శానిటరీ ఇన్స్‌ఫెక్టర్ వాణి, వెటర్నరీ వైద్యురాలు సుష్మా, నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, ఎన్విరాన్మెంటర్ ఇంజనీర్ సాయి తేజ, సూపర్ వైజర్ గాంధారి అశోక్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలపై స్పందించి సమస్యల పరిష్కారం చూపుతామని హామీ

### కమిషనర్ వెంకట్ గోపాల్



శామీర్ పేట,మేజర్ న్యూస్ (నవంబర్, 28):తూము కుంట మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ ప్రజల సమస్యలను గమనించి వాటికి త్వరితగతిన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. శామీర్ పేట వైఎస్ఆర్ చౌరస్తా వద్ద రోడ్డు మరియు పారిశుద్ధ్య సమస్యలపై గ్రామస్థుల ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం, గురువారం ఆయన ప్రధాన రోడ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా సర్వీస్ రోడ్ల పునర్నిర్మాణం ట్రాఫిక్ సమస్యలతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు కీలకమని గుర్తించి, రోడ్డు పనుల చేపట్టడానికి అధికారులను ఆదేశించారు. త్వరలోనే సమస్యలు పూర్తిగా పరిష్కరించబడతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేందర్ యాదవ్, వల్లపు కుమార్, వెంకటేష్, రమేష్, పర్యావరణ ఇంజనీర్ రేణుక, సూపర్వైజర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్‌లో నూతన సీఐ కందుకూరు వెంకటరెడ్డికి నాయకుల శుభాకాంక్షలు



శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్‌కు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నియమితులైన కందుకూరు వెంకటరెడ్డిని కొల్తూరు గ్రామానికి చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మూడు చింతలపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు అనంతరెడ్డి, వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ జైపాల్ రెడ్డి, నల్ల యాదగిరి, మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూరెల్లి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# ఆర్థిక ఇబ్బందులతో

## చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః అర్థిక ఇబ్బందులతో చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు పోలీసులు చెప్పిన వివరాలు ప్రకారం మోమిన్ పెట్ మండలంలోని గ్రామానికి చెందిన ఫుల్ మద్ది కృష్ణ (24) కుటుంబ పోషణకు చేసిన అప్పుల గురించి కుటుంబ సభ్యులతో కలిసి 4 నెలల క్రితం టేకులపల్లి గ్రామాన్ని విడిచి తల్లిదండ్రుల భార్యతో శంకర్పల్లి మండలంలోని టంగుటూరు వెల్లి ఒక ఫామ్ హౌస్‌లో పనిచేస్తున్నాడు. బుధవారం 27న ఉదయం వేరే ఊరిలో పనికి వెళుతున్నానని కుటుంబ సభ్యులతో చెప్పి బైక్ తీసుకొని బయలుదేరి టేకులపల్లి గ్రామం చివరన ఉన్న అయ్యన్న పెద్ద చెరువులొ దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతునికి 10 నెలల క్రితం వివాహం జరిగిందని తెలిపారు. మృతుడి తండ్రి తండ్రి రఘు యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కుటుంబ సర్వే డేటా నమోదును వేగవంతం చేయాలి



వికారాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీని వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సూచించారు. గురువారం మోమినిపేట్ ఎంపీడీవో కార్యాలయంను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి డేటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ గావించారు. డేటా ఎంట్రీలో కుటుంబ వివరాల్లో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆపరేటర్లకు సూచించారు. ఈ సందర్భంగా అమ్రాది కలాన్ , టేకులపల్లి లో సీసీ రోడ్లు, బ్రిడ్జి పనులను పరిశీలించారు. అదనపు కలెక్టర్ తో పాటు ఎంపీడీవో విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఇఇ ఉమేష్ పాల్గొన్నారు.

## నేడు తాండూరుకు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

### పార్టీ శ్రేణులతో కలిసి వికారాబాద్ వెళ్ళ నున్న పైలెట్



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నేడు శుక్రవారం నాడు తాండూరు రానున్నారు. ఉదయం పూటనే తన నివాసానికి చేరుకొని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో పలు విషయాలపై చర్చించనున్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి వికారాబాద్‌లో జరిగే దిక్ష్య దివస్ కార్యక్రమనికి పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా బయలు దేరానున్నారు. ఈ కార్యక్రమం వివరాలను తాండూరు లోని క్యాంప్ కార్యాలయం ప్రతి నిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కు పార్టీ శ్రేణులు కదలి రావాలి అని వారు పేర్కొన్నారు.

## వికారాబాద్ జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతి రావ్ పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ డిమాండ్



వికారాబాద్ మేజర్‌న్యూస్ (నవంబర్ 28)ః మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ డిమాండ్ నివాళులు అర్పించారు. మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సామాజిక ఉద్యమ స్ఫూర్తి తో ఆయనను గౌరవించు కొని ఆయన విగ్రహాన్ని అలాగే భారత దేశ మొదటి ఉపాధ్యాయని అయినా మాతా సావిత్రి బాయి పూలే విగ్రహాలు వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ డిమాండ్ చేశారు.

## వ్యవసాయ ఎగ్జిబిషన్‌కు తరలిన రైతులు



కొడంగల్ నుంచి వ్యవసాయ ఎగ్జిబిషన్‌కు తరలి వెళ్తున్న రైతులు

కొడంగల్, నవంబరు 28 (మేజర్ న్యూస్): మహబూబ్‌నగర్ జిల్లా భూత్పుర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ మైదానంలో మూడు రోజుల పాటు జరిగే వ్యవసాయ ఎగ్జిబిషన్ (రైతు పండగ)కు కొడంగల్ మండలంలోని రైతులు తరలి వెళ్లారు. గురువారం వ్యవసాయ శాఖ ఏఈవో రాజురాథోడ్ ఆధ్వర్యంలో కొడంగల్ వ్యవసాయ శాఖ కార్యాలయం నుంచి ప్రత్యేక బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. రైతు సదస్సుల్లో పాల్గొనే రైతులకు బస్సు సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. సదస్సుల్లో అన్నీ రకాల వ్యవసాయ పనిముట్లు, కొత్త రకాల విత్తనాలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రైతులు వ్యవసాయ రైతు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నాగారంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి



కీసర, మేజర్ న్యూస్( నవంబర్, 28):మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భంగా నాగారం ఎలక్ట్రికల్ డివిజన్ ఆఫీసులో బీసీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ముత్యం వెంకన్నగూడ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కీసర డిఈ లింగయ్య, మల్లేష్, రాంప్రదీప్, లక్ష్మీ, దయానంద్, మురళి తదితర ఎలక్ట్రికల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



కీసర,మేజర్ న్యూస్: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెం.13 భవాని నగర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.16 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు. భవాని నగర్ కాలనీలో చేపట్టిన ఈ పనులు స్థానిక ప్రజల సౌకర్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అధికారులు తెలిపారు.

## శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి టెంపుల్ చెర్మన్‌గా పటేల్ కిరణ్ కుమార్

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీ భావిగి భద్రశ్వర్ స్వామి దేవస్థానం చెర్మన్ గా పటేల్ కిరణ్ కుమార్ ను ప్రభుత్వం నియమించింది ఈ మేరకు గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. చెర్మన్‌గా కిరణ్ తో పాటు మరో ఎనిమిది మందిని సభ్యులుగా నియమించింది సభ్యులుగా సంగమేశ్వర్, రోహిణి, శెట్టి సురేష్, వీరన్న, బస్వారాజ్, సిద్ది లింగం, ప్రశాంత్ కుమార్, జి, కిరణ్ కుమార్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త పాలకవర్గం నియామకం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 28):
పాఠశాల క్రీడా సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 రాష్ట్రస్థాయి బ్యాట్మెంటన్ పోటీల్లో శాలిని సురేష్ బ్యాట్మెంటన్ అకాడమీలో శిక్షణ పొందిన పబ్బు శివాంష్ మొదటి స్థానం, బాలికల విభాగంలో గంగవరపు కునాళిక మొదటి స్థానంలో నిలువగా, బాలుర విభాగంలో జాతీయ జట్టుకు ఎంపికైన ఐదుగురు క్రీడాకారుల్లో పబ్బు శివాంష్, రవి కిషోర్, విజయ్ బ్రహ్మాత్, కునాళిక ను చీఫ్ కోచ్ సురేష్, హెడ్ కోచ్ శాలిని అభినందించారు.

# మెట్లకుంట రోడ్డు పనులకు భూమి పూజ

● జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ సేరి రాజేష్ రెడ్డి ● 4 కోట్ల 80 లక్షలుతో డబుల్ రోడ్డు పనులు ప్రారంభం ● ఏలుగా ఎదురుచూసిన గ్రామస్తుల కళా నేటితో నెరవేరింది.





మేజర్ న్యూస్ : బొంరాస్ పేట్, మండల పరిధిలోని మెట్లకుంట గ్రామా రోడ్డు పనులకు గురువారం ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న గ్రామస్తుల కళ నేటితో నెరవేరేందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం లోని పలు గ్రామాలకు రోడ్డులు, నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఇందులో భాగంగానే ఇటీవల మెట్లకుంట గ్రామానికి కుడా మంజూర అయ్యింది. బుర్రి తండా మీదగా వెళుతున్న, అంతర్రాష్ట్ర 163 జాతీయ రహదారి, నుండి మెట్లకుంట గ్రామం నుండి బొంరాస్ పేట్ ఎక్స్ రోడ్ పెట్రోల్ పంప్ వరకు మంజూరైన నాలుగు కోట్ల 20 లక్షలు,సి ఆర్ ఆర్ నిధులు, 60 లక్షలు ఎఫ్డిఆర్ నిధులతో కలిపి 18 పీట్ల బీటీ డబుల్ రోడ్డు పనులు కు గ్రంథాలయ సంస్థ చైర్మన్ సిరి రాజేష్ రెడ్డి, పి ఎస్ ఎస్ చైర్మన్ జయకృష్ణ, మండల అధ్యక్షుడు నర్సిములు గౌడ్‌లతో కలిసి గురువారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతి గ్రామానికి ప్రతి గూడేనికి, ప్రతి తండాకు, రోడ్డు మార్గాలు కల్పించాలని ఉద్దేశంతో కొన్ని వేల కోట్లు ఖర్చు పెడుతూ రోడ్డు సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో నియోజకవర్గానికి రోడ్ల కేటాయింపు అర కోరగానే కేటాయింపులు ఉందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాగానే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో భారీగా నిధులు మంజూరు చేస్తూ వివిధ పనులు ప్రారంభిచి పూర్తి చేస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వ పదవి కాలం లోపం లోపు నియోజకవర్గంలోనీ ప్రతి గ్రామాలన్నిటికీ బీటీ రోడ్లు పూర్తి చేయాలని ఉద్దేశంతో సీఎం గారి బలమైన సంకల్పంతో ఉన్నారని అన్నారు. ఇట్టి పనులు నాణ్యతతో అతి త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆంజిల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహులు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మండల వైస్ ప్రెసిడెంట్ అజి బాబా, నరసింహులు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, టి కృష్ణ, అంజిలయ్యా, బాబు మియా, గోవర్ధన్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ దశరథ్ యాదవ్, రవి గౌడ్, వి స్ స్ మాజీ చైర్మన్ మల్లేశం నాయుడు, సిహెచ్ గోపాల్,ఎం వెంకటయ్య, రత్నం, హనుమంతు, ఎం వెంకటేశం, తదితర నాయకులు .

# సంస్కృతిలో ఘనంగా ఫార్మసీ విద్యార్థుల ఓరియంటేషన్




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 28):
బీఫార్మసీ, ఫార్మా డీ, ఎంఫార్మసీ వంటి కోర్సులు అభ్యసించిన వారికి ఉపాధి అవకాశాలు అపారంగా ఉన్నాయని కామినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, పారామెడికల్ కోర్సెస్ ప్రొఫెసర్ ఎం. రవి శంకర్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ లో గల సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో బీఫార్మసీ, ఫార్మా డీ, ఎంఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నతమైన శిక్షను అందించడానికి మనందరి కృషి ఎంతో ముఖ్యమైనదని, ఎదుర్కొనే అవకాశాలను సరిగ్గా గుర్తించి వాటిని ఉపయోగించుకోవడమే విజయమని విద్యార్థులకు సూచించారు. ఫార్మా కోర్సులు అభ్యసనంతో అవకాశాలకు డోకా లేదని, భవిష్యత్తులో ఫార్మారంగం విస్తరణ, కొత్త ప్రాజెక్టుల కారణంగా ఉపాధి మార్గాలు మరింత విస్తృతం అవుతాయని తెలిపారు. సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞానాన్ని, అనుభవాలను ఇచ్చేందుకు యాజమాన్యం, అధ్యాపక బృందం నిరంతరం కృషి చేస్తోందని, కళాశాల ప్రతిష్టను పెంచడంలో విద్యార్థులు ముఖ్యమైన పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొండా శ్రవణ్ కుమార్, ప్రిన్సిపల్ లు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తాండూరులో మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి జరుపుకున్నా నేతలు



● నివాళులు అర్పించిన బీసీ నేత రాజ్ కుమార్

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః తాండూరు పట్టణంలో గురువారం నాడు బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతిని జరుపుకున్నారు పూలే చిత్ర పటానికి పలువురు నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా బీసీ సంఘం జాతీయ కార్య వర్గ సభ్యులు రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆనాడు ఉన్నటువంటి కుల వివక్ష కు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప మహనీయుడు జ్యోతి రావు పూలే అనికొనియాడారు ఆయన చేసిన త్యాగాలను రాజ్ కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమం లో బీసీ సంఘం నేతలు ప్రభాకర్ గౌడ్, సయ్యద్ సుకుర్, వెంకటేష్ సోషల్ మీడియా ఇంచార్జి బసవ రాజ్, కోటం సిద్ది లింగం, ప్రేమ్ కుమార్, అజిజ్ ఠాగూర్, సురేందర్, రాజు, జోసేఫ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఇచ్చిన భూములకు పరిహారం సముచితంగా ఇస్తాం



- మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
- అన్నదాతలో కలిసి సహపంక్తి భోజనం చేసిన కేఎల్ఆర్

కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 28):ఔటర్ రింగ్ నుండి ఫోర్త్‌సిటీ వరకు ఏర్పాటు చేస్తున్న 330 ఫీట్ల రోడ్డుకు భూములు ఇస్తున్న రైతులు సముచిత పరిహారం ఇస్తామని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం నియోజకవర్గం కేఎల్ఆర్ కార్యాలయంలో మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాపరెడ్డిల ఆధ్వర్యంలో అగర్‌మియాగూడ, లేమూర్ గ్రామాల రైతులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈసందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలపై మండిపడ్డారు. 330 ఫీట్ల రోడ్డు ద్వారా ఈ ప్రాంతంలో భూములు ధరలు పదిరెట్లు పెరిగి అన్నదాతలకు లాభం అవుతుందన్నారు. మెట్రో, వాటర్, లైన్లు కూడా పెద్ద రోడ్డు ద్వారానే వేస్తామన్నారు. రైతులకు పరిహారం విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి కొత్త చట్టం ల్యాండ్ పూలింగ్ ద్వారా సముచిత న్యాయం చేస్తారని, రైతులు అధైర్య పడవద్దని కెఎల్ఆర్ హామీ ఇచ్చారు. ఫోర్త్ సిటీ, గ్రీన్ ఫార్మా, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ హబ్ స్కిల్ యూనివర్సిటీ ద్వారా కొత్త పట్టణంలో అంతర్జాతీయ సదుపాయాలు ఏర్పాటు అవుతాయని ఆయన పేర్కొన్నారు. రైతులతో కలిసి మాటమంతి చేస్తూ సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, సీనియర్ నాయకులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడిడ, మాజీ ఎంపీటీసీ మూల హన్మంత్‌రెడ్డి, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, మంచాల భాస్కర్, ఎండి అఖిల్ అహ్మద్, జి.దేవేందర్, ఆర్.ఐలయ్య, భాసమోని శ్రీనివాస్, ఈర్లపల్లి దిలీప్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



షాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 28 ) :షాబాద్ మండల కేంద్రంలో 134వ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా అన్ని సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, అందరు కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ. సమాజంలోని అసమానతలను గుర్తించి ప్రజలందరినీ సమానత్వం వైపుగా నడిపించాలని వీటన్నిటికీ కారణం చదువు లేకపోవడమే. అని తెలిపి సమాజంలో విద్యా వ్యాప్తికి కృషి చేసి , సత్య శోధక సమాజ్ ను స్థాపించి సమాజమే తమ బిడ్డలుగా భావించి పిల్లలే వద్దనుకుని జీవితాంతం సమాజ అభ్యున్నతికై పాటు పడిన వ్యక్తి మహాత్మ జోతిభా పూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు నర్సింలు,షాబాద్ మాజీ సర్పంచ్ వెంకట్ యాదవ్, తమ్మలి రవీందర్, కేతన రమేష్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లింగం, ప్రధాన కార్యదర్శి మాసయ్య,గౌడ సంఘం అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు లింగం, కార్యదర్శి రజక సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం చంద్రయ్య, స్వచ్ఛభారత్ రాష్ట్ర కన్వీనర్ కిరణ్,బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, అంబేద్కర్ సంగం అధ్యక్షులు సతీష్, చంద్రపాల్, చందు,మల్లారెడ్డి గూడా మాజీ సర్పంచ్ జంగయ్య, మాజీ ఎంపిటిసి సత్యనారాయణ, వెంకటయ్య, యాదగిరి, గోపాల్, ఆంజనేయులు, రామకృష్ణ, కూతురు మహేందర్, తదితరులు పోల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పూలే 134వ వర్ధంతి

**- పూలే చిత్ర పటానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు**



జిల్లేడ్ చౌదరిగూడెం, నవంబరు 28, (మేజర్ న్యూస్): మహాత్మా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి వేడుకలను బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం నాడు జిల్లేడ్ చౌదరిగూడెం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూలే చిత్ర పటానికి బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి సమాజ కుల నిర్మూలన, విద్య వ్యవస్థను విస్తరించడం కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని వారు కొనియాడారు. అంటరాని తనం, మహిళల హక్కులు, విద్య వ్యవస్థను బలోపేతం చేయడం కోసం పోరాటం చేశారని అన్నారు. మహిళలను విద్యావంతులను చేయాలని గ్రామాలలో మహిళలను చైతన్య వంతులను చేసిన గొప్ప నాయకులు పూలే ను కొనియాడారు.మహాత్మా జ్యోతిరావు పూలే 1827ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని సతర జిల్లాలో మలి కులానికి చెందిన కుటుంబంలో జన్మించారని చెప్పారు. ఆయన జన్మించే నాటికి సమాజంలో బాల్యవివాహాలు అధికంగా ఉండేవాని బాల్య వివాహాల పై ప్రజల్లో చైతన్యం పరిచి బాల్య వివాహాలను నిర్మూలన కొరకు అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. స్త్రీల విద్య వ్యవస్థ కోసం తన భార్య సావిత్రి భాయ్ పూలే కు చదువు నేర్పించి తనతో విద్య చెప్పించేవారని గుర్తుచేశారు. మహిళలకు విద్య నేర్పడం జీర్ణించుకోలేని అగ్రకులాలు అణగారిన వర్గాల వారికి చదువు నేర్పించవద్దని జ్యోతిరావు పూలే పై ప్రజల్లో వ్యతిరేకత తీసుకొచ్చి తిరుగుబాటు చేయించారని అన్నారు. ఆనాడు అగ్రవర్ణాలు ఎన్ని ఇబ్బందులు పెట్టిన భయపడకుండా స్త్రీ అభ్యున్నతికి పాటు పడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతి రావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొండి యదయ్య, డైరెక్టర్ జబ్బార్, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ పి వెంకటేశ్, సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షులు బాబు రావు, కార్మిక సంఘం మండల అధ్యక్షులు నర్సింలు, మాజీ ఎంపీటీసీ మణయ్య, గ్రామ అధ్యక్షులు ఇస్మాయిల్, నరేష్ గౌడ్, ప్రకాశ్, మల్లేష్, అసిప్, జానీ, మంగ్య, ఆకాశ్, రఘు, నవీన్, వినోద్, రవి, సునీల్, విట్టల్ నాయక్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు మున్సిపల్ కార్మికులు ఏకం కావాలి

**ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు**



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 28) : మున్సిపల్ కార్మికుల సమస్యలపై భవిష్యత్తులో పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు పిలుపునిచ్చారు. గురువారం శంషాబాద్ వోక్ హోటల్లో జరిగిన మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఆహ్వాన సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రారధాన కార్యదర్శి ఎస్. బాలరాజు మాట్లాడుతూ... మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 28న శంషాబాద్ లో జరుగుతున్నందున జిల్లా వ్యాపితంగా మున్సిపల్ కార్మికులను ఏకం చేయడానికి జిల్లా నాయకత్వం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద ఆందోళన పోరాటాలు ఉద్యమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలో ఏఐటీయూసీ విస్తరించడానికి అభివృద్ధి కావడానికి మంచి నాయకత్వం ఉన్నదని మీ పోరాటాలు మరింత పెరగాలని ఆయన సూచించారు. డిసెంబర్ 28న జరిగే మున్సిపల్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సమావేశం తీర్మానం చేసినట్లు జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు డి చంద్రయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం అధ్యక్షుడు రవిచందర్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనుగంటి పర్వతాలు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామెడి శేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శి దత్తు నాయక్ జైపాల్ రెడ్డి సత్యనారాయణ ఎస్ మల్లేష్ టి నరసింహారెడ్డి హరి సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ, సర్వశిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలి

**★ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు కల్పన**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 28): కేజీబీవీ సర్వశిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు కల్పన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారిగా పోరాటంలో భాగంగా గురువారం కందుకూరు కేజీబీవీ పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా కల్పన మాట్లాడుతూ... సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా కేజీబీవీ, సర్వశిక్ష ఉద్యోగ ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలు పరచాలని డిమాండ్ చేశారు.సంవత్సరాల తరబడి తక్కువ వేతనంతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని ప్రభుత్వం తగు నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్‌లో సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చే పడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ భార్గవి, టీఎస్ యుటీఎఫ్ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు రవి, డాక్టర్ జె.బుగ్గరాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యాన్ని బెదిరించిన బీఆర్ఎస్ నాయకుడి రిమాండ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ oబర్ 28) : ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యాన్ని బెదిరించిన బీఆర్ఎస్ నాయకుడిని నార్సింగి పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాల మేనేజర్ శ్రీపతి నారాయణరెడ్డిని డబ్బులు ఇవ్వాలంటూ బెదిరిస్తున్నాడు. సుదీర్ఘ కాలం పాటు నిరంతర వేధింపులు, దోపిడీలు, బెదిరింపులకు పాల్పడుతూ వచ్చాడు. నిందితుడు సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ల కోసం చట్టవిరుద్ధమైన డిమాండ్లు చేయడం, రూ. 10 లక్షల ఇవ్వాలంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో శ్రీపతి నారాయణరెడ్డి ఈ నెల 16 వ తేదీన నార్సింగి పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రశాంత్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఫిలింనగర్ పోలీసుస్టేషన్ సమీపంలో నిందితుడిని రాజేంద్రనగర్ కోర్టులో హాజరు పరిచారు. కోర్టు నిందితునికి 24 జ్యుడిషియల్ రిమాండ్ విధించింది.

# అశాస్త్రీయమైన ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాం

- మాలలపై ఆసత్య ప్రచారాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే మానుకోవాలి
- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్

కీసర,మేజర్‌న్యూస్ః అశాస్త్రీయమైన ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నామని మాలలపై ఆసత్య ప్రచారాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే మానుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న మాలల మహా పాదయాత్ర అక్టోబర్ 25 భద్రాచలంలో ప్రారంభమై మేడ్చల్ జిల్లా కీసర మండలానికి గురువారం చేరుకుంది. ఈమేరకు మాల మహానాడు జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం ఆధ్వర్యంలో మండలంలోని మాల మహానాడు నాయకులు సాదర స్వాగతం పలికారు. కీసర ప్రధాన చౌరస్తాలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అశా యమైన రాజ్యాంగ విరుద్ధమైన వర్గీకరణ అంశాన్ని తీసుకురావద్దన్నారు. స్వార్ధపూరితమైన ఓటు బ్యాంకు రాజకీయల కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలమాదిగల మధ్య వైశమ్యాన్ని తీసుకురావద్దని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ కోరారు. మొట్టమొదటి వర్గీకరణ చేసే రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వాఖ్యలను వ్యతిరేకిస్తున్నామని ధ్వజమెత్తారు. అంబేద్కర్ వాదానికి పెనుముప్పుగా ఓటు బ్యాంకు కోసం మాలమాదిగల మధ్య వైశమ్యాలను తీసుకురావద్దని హెచ్చరించారు. తెలంగాణలో మాలలు తక్కువ ఉన్నారని మాదిగల అవకాశాన్ని, మెతుకులను గుంజుకుని తింటున్నారనే ఆబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అబద్ధపు, అసత్య ప్రచారాలు తప్పు అని మాలల మహా పాదయాత్ర భద్రాచలం నుంచి హైదారబాద్ వరకు వెయ్యి కిలో మీటర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



కీసరకు చేరుకున్న రాష్ట్ర మాలమహనాడు పిల్లి సుదాకర్ పాదయాత్ర.

వర్గీకరణ అంశాన్ని పక్కన పెట్టి ఉమ్మడి సమస్య అయిన మాలమాదిగ ఉపకులాలకు 25 శాతం రిజర్వేషన్లపై పోరాటానికి మందకృష్ణ కలసిరావాలన్నారు. అశా యమైన వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదారాబాద్ నగరంలోని పెరెడ్ గ్రౌండ్ లో చేపడుతున్న మాలల మహా సంగ్రామ సభకు రాష్ట్ర వ్యాప్తంగా మాలలు భారీగా తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్ రావు, మాల మహానాడు పెద్దలు, యాద్గర్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ అక్కపల్లి అర్జున్, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల వేణుగోపాల్,మాల మహానాడు ఉపాధ్యక్షులు గోరంటి ప్రవీణ్, కీసర మండల అంబేద్కర్ కమిటీ సంయుక్త కార్యదర్శి బత్తుల అంజి, మాల మహానాడు సీనియర్ నాయకులు బాలకృష్ణ, గోరంటి కృష్ణ, బ్యాగారి సాయిలు, గోరంటి చంద్రయ్య, గోరంటి చింటూ, రాజేంద్ర ప్రసాద్, నాగరాజు, సాయిబాబు, వేంకటేశ్వర రావు, దయారా మధు, బాలస్వామి, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి-పర్వతాపూర్ సిసి రోడ్డు పనులు ప్రారంభం

- పనులను ప్రారంభించిన మేయర్ అమర్ సింగ్, కార్పొరేటర్ సుభాష్ నాయక్, నాయకులు బండారి రవీందర్



మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి నుండి పర్వతాపూర్ వెళ్లే ప్రధాన రహదారి నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను నగర మేయర్ అమర్ సింగ్, 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్,15వ డివిజన్ నాయకులు బండారి రవీందర్ పాల్గొని సి సి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం అత్యంత రద్దీగా ఉండే మేడిపల్లి - పర్వతాపూర్ ప్రధాన రహదారి సరిగ్గా లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసమే సీసీ రోడ్డును వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారి రవీందర్, వెంకటేష్ గౌడ్, సుమిత్ పాల్ రెడ్డి,పాపయ్య పలువురు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

బిఆర్ఎస్ 26వ డివిజన్ ఇంచార్జ్ రాసాల మహేష్ యాదవ్



సీఎంఆర్ చెక్కును అందజేస్తున్న మంద సంజీవరెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః ముఖ్యమంత్రి పేదలకు వరంగా మారిందని బోడుప్పల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ 26వ డివిజన్ ఇంచార్జ్ రాసాల మహేష్ యాదవ్ అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని వీరారెడ్డి రెడ్డి నగర్ కాలనీ కి చెందిన సోనియా అనే మహిళా ఇటీవల అస్వస్థతతో ఆస్పత్రిలో చేరి అధిక మొత్తంలో ఖర్చు కాగ ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 21,500 వేల రూపాయల మంజూరైన చెక్కు మాజీ మంత్రి మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి చొరవతో, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి చేతుల మీదుగా బాధితురాలికి చెక్కును అందజేయడం జరిగిందని మహేష్ యాదవ్ తెలిపారు. ఆపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# విలువైన జీవితాన్ని దహించేది డ్రగ్

డ్రగ్స్, సైబర్‌నేరాలపై కీసర పుడమి పాఠశాల్లో ఎస్ఐ వెంకటేశ్ అవగాహన సదస్సు




పుడమి పాఠశాల విధ్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటేశ్.

కీసర,(నవంబర్ 28), మేజర్‌న్యూస్ః మత్తు పదార్థాల వ్యసనం(డ్రగ్)తో మనిషిని పూర్తిగా దహిస్తుందని కీసర ఎస్ఐ వెంకటేష్ పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ భాధ్యతగా కృషి చేయాల్సిన అవసరం ఏంతైనా ఉందని గుర్తుచేశారు. యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలు వంటి అంశాలపై కీసర ఎస్ఐ వెంకటేష్ గురువారం కీసరలోని పుడమి పాఠశాల్లో విధ్యార్థులకు అవగాహన కన్పించారు. ఎస్ఐ వెంకటేష్ మాట్లాడుతూ సరదాగా మొదలైన మత్తు పదార్థాల వాడకం క్రమేణా వ్యసనంగా మారుతుందని చెప్పారు.యువతీ యువకులు మత్తు మోజులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మనిషిని పీల్చి పిప్పి చేసే దురలవాట్లకు దూరంగా వీలైనంత ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలన్నారు. మారుతున్న కాలంలో సమాజంపై భాధ్యతలేని కొందరు వ్యక్తులు విధ్యార్థి దశ నుండే డ్రగ్స్‌కు అలవాటుపడేలా చేస్తున్నారని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ తల్లిదండ్రుల కలలు నెరవేర్చడం కోసమే చక్కగా చదువుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. తమ పిల్లలు ఉన్నతస్థాయికి వెళ్లాలని విద్యార్థుల తల్లిదండ్రులు చెమటోడ్చి ఎండనక, వాననక కష్టపడే సంగతిని విద్యార్థులు అనుక్షణం గుర్తు ఉంచుకోవాలని చెప్పారు. డ్రగ్స్ కేసులో పట్టుబడితే మైనర్ అయినా కఠినతరమైన శిక్షలుంటాయని, 5 ఏండ్ల వరకు జైలు శిక్షతో పాటు నాన్ బెయిలబుల్ కేసులు నమోదవుతాయాని వివరించారు. స్మార్ట్ ఫోన్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని అవసరం లేనివి గుర్తింపు లేని యాప్స్ ఇన్‌స్టాలేషన్ చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాల భారిన పడకుండా మీరు అప్రమత్తంగా ఉండాలని తమ త ల్లిదండ్రులకు సైతం జాగ్రత్తలను వివరించాలని ఎస్ఐ తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాయిల హరిణి పాల్గొన్నారు.

## గ్రామ, మండల స్థాయి కమిటీల పునర్నిర్మాణం అవసరం

- శామీర్ పేట మాజీ వార్డు సభ్యులు



శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః శామీర్ పేట గ్రామ మాజీ వార్డు సభ్యులు నవీన్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, రవిలు గురువారం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి గ్రామ, మండల స్థాయి కమిటీలను పునర్నిర్మించాల్సిన అవసరాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు.అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల తర్వాత పార్టీ ఫిర్యాదులకు స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు స్పందించడంలేదని, ఈ కారణంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీ నేతల ఇబ్బందులకు కార్యకర్తలు గురవుతున్నారని వారు తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, గ్రామ, మండల స్థాయి పార్టీ నూతన కమిటీలను ఏర్పాటు చేసి, కార్యకర్తలను రక్షించాలని కేసీఆర్‌ను కోరారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రజా పాలన కళాయాత్ర



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు -2024" లో భాగంగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 'తెలంగాణ సాంస్కృతిక సారథి' కళాకారుల రెండు బృందాలు గురువారం ప్రజా పాలన కళాయాత్రను నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండలంలోని డబిల్పుర్, ఎల్లంపేట్, కోనాయిపల్లి గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలు, మూడు చింతలపల్లి మండలంలోని జగ్గంగూడ, అద్రాసుపల్లి, ఉద్దెమర్రి గ్రామ పంచాయతీ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉష, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ




నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి జన్మదినోత్సవని పురస్కరించుకొని కుల్కచర్ల మండల పరిధిలోనీ ముజాహిద్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట పుస్తకలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదల అభ్యున్నతి కోసం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ చంద్ర భూపాల్ రావు, పార్టీ సీనియర్ నాయకులు బోయిని కృష్ణయ్య, సోమలింగం, అంబదాస్, షర్ఫోద్దీన్, భాస్కర్, శివకుమార్, గుండ బాలకృష్ణయ్య, తలారి నర్సింలు, ప్రధానోపాధ్యాయుడు సతీష్, శేఖర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే పోరాటాన్ని కొనసాగిద్దాం

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 28): మహాత్మాపూలే వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని మహత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి ఘననివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.... జ్యోతిబాపూలే భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కొట్లాడి ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడారని ఆయన అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశాడన్నారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందడానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటి ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశాడన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చున్నారు. లాంగ్వేజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారని, ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని, మహిళలకు తక్కువ కుల ప్రజలకు విద్యనందించే ప్రయత్నాల ద్వారా ప్రసిద్ధి చెందారన్నారు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూనాలో ప్రారంభించారని ఆయన వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడన్నారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయులుగా ఈ దంపతులు నిలిచారని, విద్య యొక్క విశ్వకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా జ్యోతిరావు పూలే, తద్వారా తన సమాజం అభివృద్ధి సాధ్యమని పూలే భావించారని అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మారని వారి ఆశయాల సాధనలో తాము కూడా ప్రయాణిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, రంగారెడ్డి జిల్లా అద్యక్షులు బేగారి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్, బేగరి సత్తయ్య, తలారి రవి, బేగరి అజయ్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి మాజీ సర్పంచ్ బలరాం



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 28) : ప్రజల కోసం నిరంతరం పని చేస్తూ వారి శ్రేయస్సు కోసం పని చేస్తున్నట్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. పీరంచెరువు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బలరాం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. బలరాం ఎమ్మెల్యేకు పలు వ్యక్తిగత సమస్యలను వివరించారు. ఆర్థిక, స్థోమత బాగాలేక, కనీసం ఉండటానికి ఇల్లు లేక, ఆరోగ్యం క్షీణించి కుటుంబ భారాన్ని మోయలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు. తనకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం, డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవ ర్గంలో ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానన్నారు. బలరాంకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 28): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు వెంకటేషం తెలిపారు. ఐటీసీ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని నేదునూరు పాఠశాలలో పాఠ శాల వ్యర్థాల నిర్వహణ, పునర్వినియోగం కార్యక్రమాన్నిచేపట్టి విద్యార్థులు పాత పుస్తకాలు, నోటు పుస్తకాలు, ప్లాస్టిక్ కవర్స్, చాక్‌లెట్ మొదలగు వ్యర్థాలను తూకం వేసి విద్యార్థులకు కావ ల్సిన పెన్నులు, పెన్సిల్, నోట్ పుస్తకాలు, వంటి వస్తువులతో పాటు ప్రశంస ప్రతాలను ఐటీసీ ఇంచార్జీ రామకృష్ణ అందించారు.కార్యక్రమంలో ఎక్కువ మొత్తం తెచ్చిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్లోరీ, శాంత కుమారి, కౌసల్య, శ్రీవాణి, అబ్దుల్లా, ఎండి.డాక్టర్ బషీర్, సర్వర్, హుసునోద్దీన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# “ సూర్య కథనానికి స్పందన ”

### మన ఊరు–మనబడిలో భవనాలు కట్టాం.. బిల్లులి వ్వండి సారూ..! అన్న కథనానికి జిల్లా విద్యాధికారి వివరణ



ఈనెల 27న వెలువడిన సూర్య దినపత్రిక కథనం



జిల్లా విద్యాధికారి సూర్య దినపత్రిక చీఫ్ ఎడిటర్‌కు పంపిన వివరణ ప్రతులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 28): మాడ్గుల మండలంలోని కొల్కులపల్లి, నాగిల్ల, బ్రాహ్మణపల్లి ప్రభుత్వ పాఠశాలల అధనపు గదులు, డైనింగ్ హాళ్ళు వంటి నిర్మాణాలు చేపట్టి యేడాదిన్నర కావస్తున్నా నేటికి సంబంధిత కాంట్రాక్టర్లకు ప్రభుత్వం ద్వారా కనీస బిల్లులు అందకపోవడంపై ఈనెల 27న సూర్య దినపత్రికలో వెలువడిన “ మన ఊరు–మనబడిలో భవనాలు కట్టాం.. బిల్లులివ్వండి సారూ..! ” అన్న కథనానికి రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశిందర్‌రావు సూర్య దినపత్రిక చీఫ్ ఎడిటర్‌కు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ నాగిల్ల ఉన్నత పాఠశాలలో చేపట్టిన నిర్మాణానికి సంబంధించి 16లక్షల 65వేల830 రూపాయల బిల్లులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అనుమతితో రాష్ట్ర పతాక సంచాలకులకు నివేదించినట్లు, అదే విధంగా కొల్కులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన నిర్మాణాలకు, బ్రాహ్మణపల్లి ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన నిర్మాణాల బిల్లులు సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ద్వారా అందిన వెంటనే జిల్లా కలెక్టర్ అనుమతితో రాష్ట్ర పతాక సంచాలకులకు నివేదించనున్నట్లు జిల్లా విద్యాధికారి సూర్య చీఫ్ ఎడిటర్‌కు వివరణ ఇచ్చారు. గత ప్రభుత్వ హాయంలో మన ఊరు- మనబడి పథకంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో టెండరింగ్ ద్వారా పనులు దక్కించకున్న కాంట్రాక్టర్లు యేడాదిన్నర కాలంగా బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన జిల్లా అధికారులకు ఈ సందర్భంగా సూర్య దినపత్రిక పాఠకులతో పాటు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివి

### – పూలే వర్ధంతి కార్యక్రమంలో నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 28) : అణగారిన వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతిని సందర్భంగా రాజేంద్రనగర్‌లోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూలే విగ్రహానికి క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సంస్కృతిక కార్యదర్శి గొంట్యాల శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ.. ఉద్యమకర్తగా, సంఘ సేవకుడుగా, సామాజికవేత్తగా, మహిళా అభ్యుదయవాదిగా, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసి మహనీయుడని గుర్తు చేశారు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త అని పేర్కొన్నారు. అదే విధంగా సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సాంస్కృతిక కార్యదర్శి గొంట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు గైడ్ లైన్స్

# అంబేద్కర్ ఆశయాలపై గొడ్డలిపెట్టు



**మొదటిపేజీ తరువాయి...** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం పిల్లి సుధాకర్ చేపట్టిన మాలల మహాపాదయాత్ర గురువారం మధ్యాహ్నం ఘట్‌కేసర్ కు చేరుకోగా జాతీయ మాల మహానాడు ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు ఎజ్జల రఘు ఆధ్వర్యంలో మహా పాదయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పిల్లి సుధాకర్ మాట్లాడుతూ... మనువాద వారసులు మాలల జనాభాను తక్కువ చూయిస్తూ రాజకీయ పార్టీలను, ప్రభుత్వాలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి బైరు రమేష్, రాష్ట్రీయ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు చిప్పల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికాంత్, జిల్లా కన్వీనర్ గుజ్జుక పరశురాం, జిల్లా ఉపాధ్యక్షులు పడిగం ఆంజనేయులు, ఉమ్మడి మండల అధ్యక్షుడు గనుమల మల్లేష్, ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళీమోహన్, ఘట్కేసర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, ఘట్కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ మేకల పద్మారావు, స్థానిక నాయకులు పర్నాటి ఆనంద్, దొడ్డి ఆనంద్, గడ్డం అశోక్, పడిగం వీరేశం, ఏజ్జల కిరణ్, ఎజ్జల రాజశేఖర్, బద్ధం కుమార్, మేకల నర్సింగ్ రావు, ఎజ్జల శ్రీనివాస్, మేకల సునీల్ కుమార్, గడ్డం మధు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మిక జీతాలు పెంచాలి



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 28) : సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం కార్మికులు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఎంఈఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల మండల అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ... పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ రెండు రోజుల రిలే నిరాహార దీక్షలతో పాటు... రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు తప్పవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జయమ్మ లావణ్య సావిత్రి శిరీష భారతమ్మ లక్ష్మీదేవి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటీ పనులు పారదర్శకంగా నిర్వహించాలి

### ★తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అంజనేయులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 28): ఫోర్త్ సిటీ పనులు పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంజనేయులు అన్నారు. గురువారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... రంగారెడ్డి జిల్లా కందుకూరు మండ లం ముచ్చర్ల వద్ద తలపెట్టిన ఫోర్త్ సిటీ, స్కిల్ యూనవర్సిటీ, పలు కంపెనీల పనులను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఇట్టి కంపెనీలకు భూములు ఇస్తున్న రైతులకు నష్ట పరిహారం ప్రభుత్వ ధరకు మూడింతలుగా చెల్లించాలని కోరారు. రంగారెడ్డి జిల్లా రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని దళారీలకు చేరకుండా సివిల్ సప్లై అధికారులు దృష్టి సారించాలని ఆయన కోరారు. రైతులకు కనీస మద్దతు ధర దక్కినప్పుడే అన్నపూర్ణగా భావించే భారతదేశం, తెలంగాణ రాష్ట్రం సంతోషంగా ఉంటుందని అంజనేయులు అన్నారు.

# నూజివీడు సీడ్స్‌తో మంచి లాభాలు

### జబర్దస్త్ ఫేమ్ రాజమౌళి




నూజివీడు సీడ్స్ పంటలపై స్కిట్ ద్వారా
అవగాహన కల్పిస్తున్న జబర్దస్త్ ఫేమ్ రాజమౌళి

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః నూజివీడు సీడ్స్ తో మంచి లాభాలు పొందవచ్చని జబర్దస్త్ రాజమౌళి పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్లలో రైతులతో మాట్లాడారు... నూజివీడు సీడ్స్ 9153 పుష్కల్ వరి విత్తనం పనితీరును రైతులకు పరిచయం చేసిఖరీఫ్, రబీ రెండు సీజన్లకూ అనుకూలమైన దొడ్డు రకంతెగుళ్లను సమర్థవంతంగా తట్టుకునే సామర్థ్యంఎకరానికి 40-45 బస్తాల దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. నూజివీడు సీడ్స్ ప్రయోజనాలను స్కిట్‌ల రూపంలో రాజమౌళి ప్రదర్శించారు. కుల్కచెర్ల మండలంలోని అన్ని గ్రామాల నుంచి దాదాపు 450 మంది పైగా రైతు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎన్పి -9153 పుష్కల్ రకం విత్తనాన్ని సాగు చేసిన పొలాలను ప్రత్యక్షంగా తిలకించారు. వ్యవసాయ పరిశోధనల్లో 50 సంవత్సరాల అనుభవం కలిగిన నూజివీడు సీడ్స్ సంస్థ, విప్లవాత్మక వరి విత్తనంను తెలంగాణ రైతులకు సగర్వంగా పరిచయం చేసింది. ఇది దొడ్డు బియ్యపు రకం. ఖరీఫ్, రబీ రెండు సీజన్లలోనూ సులభంగా సాగు చేసేలా పుష్కల్ వంగడాన్ని నూజివీడు సీడ్స్ సంస్థ అభివృద్ధి చేసింది. నీటి పారుదల తక్కువగా ఉన్న మెట్ట ప్రాంతాలకు చాలా అనువైన, అనుకూలతను ప్రదర్శించే విత్తనం రకం ఇది దోమపోటు, బీఎల్‌బి లను సమర్థవంతంగా తట్టుకుంటుంది. చాలా తక్కువ సస్యరక్షణ వ్యయంతో, 120-125 రోజుల స్వల్ప వ్యవధిలో మెరుగైన దిగుబడిని ఇస్తుంది అని రైతులకు వివరించారు. మెగా ఫీల్డ్ విజిట్‌లో నూజివీడు సీడ్స్ తరపున పాల్గొన్న మహబూబ్‌నగర్ రీజియన్ రీజినల్ మేనేజర్ రాములు 9153 పుష్కల్ విత్తనం తెగుళ్లను బాగా తట్టుకుంటుందని చెప్పారు. కంకులు పెద్దగా పెరుగుతాయని, ఎకరానికి 40-45 బస్తాల దిగుబడి వస్తుందన్నారు. ఈ ధాన్యానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. ముతక ధాన్యం పండించే రైతులు పుష్కల్ తో ఎక్కువ ఆదాయం ఆర్జించొచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సీడ్స్ టెరిటరీ సేల్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, మార్కెటింగ్ ఆఫీసర్ బాల ప్రసాద్, మార్కెటింగ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్, ఇతర మార్కెటింగ్ సిబ్బంది, విత్తన పంపిణీదార్లు పాల్గొన్నారు.

# నేడు మహబూబ్ నగర్‌లో రైతు పండుగ

- మేడ్చల్ రైతులకు ఆహ్వానం
- మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్



షామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః తెలంగాణ ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేడు, నవంబర్ 29, మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాన్పూర్‌లో రైతు పండుగ నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మేడ్చల్ నియోజకవర్గంలోని ఐదు మండల కేంద్రాలలో నిర్దేశిత ప్రాంగణ ంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్సులు ఉదయం 6 గంటలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మండలాల ఏఎంసి డైరెక్టర్లు, పిఏసీఎస్ డైరెక్టర్లు, మరియు స్థానిక నాయకులు రైతులతో సమన్వయం చేసుకుని వారి హాజరును నిర్ధారించాలని సూచించారు. ఈ పండుగ రైతుల సమగ్ర అభివృద్ధి, వారికి అవసరమైన అవగాహన కల్పించడానికి ఎంతో సహాయకారిగా ఉంటుందని నర్సింలు యాదవ్ పేర్కొన్నారు.

# రైతు సదస్సు అవగాహన కార్యక్రమంకు బయలుదేరిన చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

చౌడాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః
చౌడాపూర్ మండల పరిధి నుండి మహబూబ్ నగర్ లో జరిగే రైతు మేళా సదస్సు కోసం చౌడాపూర్ మండల క్లస్టర్,మరికల్ క్లస్టర్ నుంచి భారీ ఎత్తున బయలుదేరిన రైతులు,అదేవిధంగా రైతులకి ఆధునిక వ్యవసాయ విధానాలపై వివరణలు, వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ మత్స్య తదితర రంగాలకు చెందిన ఆదర్శ రైతులచే ప్రసంగాలు, విజయగాథలపై వీడియో ప్రదర్శనలు,వివిధ రకాల పంట రీతులు, హైబ్రిడ్ వంగడాలు, అన్ని పంటలకు సంబంధించిన 200 వరకు స్టాల్స్ డ్రిప్,స్ప్రింక్లర్, విత్తనాలు, ఆధునిక వ్యవసాయ యంత్రాలు, సేంద్రీయ ఆధారిత ఉత్పత్తులు, మందులు, ప్రభుత్వం అమలుచేస్తున్న పలు పథకాలపై ప్రదర్శన స్టాళ్ళను సంబంధిత శాఖలు ఏర్పాటు చేశారు. ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకొని వ్యవసాయ మేళ ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల ఏ ఓ పరిమళ, వ్యవసాయ విస్తరణ అధికారులు విశ్వనాథ్,వంశీకృష్ణ, సాయిరాం,



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్, వెంకటయ్య గౌడ్, మాసయ్య, ఎరుకలి యాదయ్య,కృష్ణయ్య, బి.వెంకటేష్,బిచ్చయ్య,చిన్నయ్య, వాల్య నాయక్, సలీమ్, ఖాజపాషా, జనార్ధన్ రెడ్డి,కేశవులు,చౌడాపూర్ మండలంలోని అన్ని గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాసేవకుడి రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### చౌడాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్

చౌడాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః పరిగి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజల మనిషి,ప్రజాసేవకుడు, నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం శ్రమిస్తున్నటువంటి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు చౌడాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం, చేవ్వ యాదయ్య, నిల్యానాయక్, చిన్నయ్య, యాదయ్య, బుచ్చయ్య,గోపాల్, మణికంఠ,శరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# జనహృదయ నేత పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ నోట్ బుక్స్ పంపిణీ



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 28)ః దోమ మండల పరిధిలోని బాసుపల్లి గ్రామంలోని పాఠశాలలో పరిగి శాసనసభ్యులు, డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులు,విద్యార్థులు పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, జన్మదినశుభాకాంక్షలు తెలిపి విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలు పంపిణీ పంపిణీ చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ టీ.అనంతయ్య, పద్మ శ్రీనివాస్. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అనంతయ్య విద్యార్థులకు ఉద్దేశించి నేటి భాలలే రేపటి పౌరులు విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, అలాగేపాఠశాల అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్లవేళలా తోడు ఉంటామన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మాజీ సర్పంచ్ పద్మ శ్రీనివాస్, యాదగిరి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు టి వెంకటయ్య, ఎం అంజి లయ్య,కే రామకృష్ణ, ఎం. శ్రీనివాస్, అశోక్, రాజు, వెంకటయ్య, యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ రాములు,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన అధికారులు



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 28)ః దోమ మండల పరిధిలోని బొంపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల లో మధ్యాహ్నభోజనం నాణ్యతను దోమ మండల తహసీల్దార్ పురుషోత్తం, ఎంపీడీఓ మహేష్ బాబు, పీహెచ్ సి. డాక్టర్ రజిత, ఎంపీఓ సోమలింగం, విద్యాధికారి వెంకట్ పాల్గొని బియ్యం, కూరగాయలు, వంట గది, త్రాగే నీరు, పరిశీలన చేశారు. విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. పరిశుభ్రత పాటించి, పోషక విలువలు గల మంచి ఆహారం అందించాలని చూసించారు.వంట కార్మికులు గురువారం పరిశుభ్రంగా వంట చేయాలని తెలిపారు. వంట కార్మికుల రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేసి వారి ఆరోగ్యం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షఫీ, ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ , ఉపాధ్యాయులు, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించడం అభినందనీయం

### కుల్కచర్ల మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః ఎన్నికల విధానంపై విద్యార్థులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించడం అభినందనీయమని కుల్కచర్ల మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని సాల్విడ్ విద్యార్థులకు మాక్ పోలింగ్ (నమూనా ఎన్నికలు) నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో చక్కగా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని పాఠశాలలో తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి హబిబ్ అహ్మద్ మాట్లాడుతూ... విద్యార్థులకు బాల్యదశ నుంచే సమాజం పట్ల అవగాహన కల్పిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచందర్, ఉపాధ్యాయులు మన్నన్, స్వయంప్రకాశ్, తులసీ నాయక్, రమేష్ కుమార్, వెంకట్, ప్రసాద్, కేశవ్, సంతోషి టీచర్, పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





కొందుర్గు, మేజర్ న్యూస్ ( నవంబర్ 28 ) : రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ సులోచన రిబ్బెన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి ముఖ్య ప్రాదాన్యత ఇస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన అన్ని హామీలను, త్వరలోనే నెరవెరుస్తారని తెలపారు. కేంద్ర, రాష్ట్ర ంలో ఎక్కడ లేని విధంగా 22 అక్షల మంది రైతులకు 18వేల కోట్లరూపాయలు రైతు రుణమాఫీ చేశారని అన్నారు. ఈనెల 30వతేదిన పాలమూరులో నిర్వహిస్తున్న రైతు సభను పురస్కరించుకుని రుణమాఫీ కానీ రైతులందరికి 2 లక్షల లోపు ఉన్న వారందరికి రుణమాఫీ చేస్తారని తెలిపారు. అదేవిదంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైనా విద్యార్థినికి రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ముట్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువు పెద్దింటి శృతికి ఈ నెల 30, డిసేంబర్ 2వ తేది వరకు మంచిర్యాల జిల్లాలో జరుగుతున్న 10వ రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ అథ్లేటిక్స్ చాంపియన్‌కు ఎంపికైనా సందర్బంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, పిఏసిఏసి దామోదర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, రాజు, జితేందర్‌రెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి, అంజిరెడ్డి, మల్లేష్‌గౌడ్, గోవర్ధన్ గౌడ్, కనకమామిటి అంజయ్య, ద్విజేందర్ , శివ,శ్రీనివాస్, రాంరెడ్డి, జాంగీర్, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, మార్కెట్ కమిటి డైరేక్టర్లు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# శ్రీరామ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

### మున్సిపల్ కమీషనర్ వెంట్రామ్



కాలనీ పనులను పరిశీలిస్తున్న కమీషనర్

జల్‌పల్లి, మేజర్‌న్యూస్ ( నవంబర్ 28): జల్‌పల్లి మున్సిపాలిటీ సమస్యల పరిష్కరానికి తనవంతు కృషి చేస్తానని మున్సిపల్ కమీషనర్ వెంట్రామ్ అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 19 వ వార్డులో స్థానిక కౌన్సిలర్ పల్లపు శంకర్‌తో కలిసి కమీషనర్ గురువారం కాలనీలో పర్యటించారు. ఈ మేరకు శ్రీరామ కాలనీ 19 వార్డు కాలనీ ప్రజలు అక్కడున్న సమస్యల గురించి ఆయన వివరించారు. గత కొన్ని సంవత్సరాలు ఇక్కడున్న ప్రజలు వర్షాకాంలో ఎంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. వర్షాలు పడినప్పుడల్లా ఎగువ నుండి నీరు దిగువకు చేరి ఇక్కడున్న లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో పాటు ఇళ్లలోకి నీరు చేరుతున్నాయన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కమీషనర్‌ను స్థానిక కౌన్సిలర్‌ను కోరారు. ఈ సందర్భంగా కమీషనర్ స్పందిస్తూ ప్రణాళిక బద్దంగా ఇక్కడున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఇక్కడి నుండి నీరు ఎలా బయటికి వెళ్ళాలో అనే దానిపై అధికారులతో చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



నవాబ్‌పేట్, మేజర్ న్యూస్ (నవంవబర్ 28): కుటుంబ సర్వే వివరాలను పకడ్బం దీగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ పేర్కొన్నారు. ఈ సందర్భం గా ఆయన కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే సమగ్ర ఇంటింట కుటుంబ సర్వేలో నిర్లక్ష్యానికి తావు లేకుండ పకడ్బందీగా పనిచేయాలని జిల్లా అదరపు కలెక్టర్ ఆదేశించారు. ఆపరేటర్ ఒకటికి రెండు సార్లు చూసుకొని అప్లోడ్ చేయండి వారి తగిన సమన్వయం లేకపోతే ఎటువంటి తప్పిదాలు జరిగిన మిరే భాద్యత వహించాలి. అదనపు కలెక్టర్ సుధీర్ స్పష్టం చేశారు. సూపర్వైజర్స్ ప్రక్కన ఉన్నప్పుడు డేటా అప్లోడ్ చేయాలి. అని ఆయన ఆదేశించారు. సర్వే అనేది ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దానిని నిర్లక్ష్యం వయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. సర్వే అప్డేట్ ను ఎంతవరకు చేశారని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్ డి ఈ పి ఆర్ మాధవ రెడ్డి ఎంఈఓ ఎంపీడీవో అనురాధ ఎంపీ ఓ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం

**సర్వేనెంబర్ 75లో అక్రమంగా కొనసాగిస్తున్న గనుల విద్యుత్ కనెక్షన్ కట్**

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): తాండూరు మండల పరిధిలోని ఓ గిపూర్ మల్కాపూర్ కొత్లాపూర్ సంగం కలాన్ గ్రామాలలో అక్రమంగా గనులు తోవుతున్న వారిపై ఉక్కుపాతం మోపడం జరుగుతుందని మైనింగ్ ఏడి సత్యనారాయణ పేర్కొన్నారు బుధవారం తాండూరు మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూమి 75 సర్వే నెంబర్లు సంతోష్ కుమార్ అనే వ్యక్తి రెండు ఎకరాల భూమిని ప్రభుత్వం ఇచ్చింది దీనిలో అక్రమంగా కొంతమంది వ్యక్తులు సర్వే చేయకుండా కొనసాగించడంతో మైనింగ్ అధికారులకు లోక్ అదాలతో పిటిషన్ దాఖలు చేశారు దాని ఆధారంగా మైనింగ్ ఏడి సత్యనారాయణ అట్టి గని దగ్గరికి వెళ్లి విద్యుత్ శాఖ అధికారులతో కరెంట్ కట్ చేయించడం జరిగింది సర్వే చేసిన అనంతరం పనులు కొనసాగించాలని సూచించారు అక్రమంగా ఎవరైనా కనులు తవ్వకాలు చేపట్టే వారిపై కఠిన చర్యలతో పాటు పెనాల్టీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీ నిర్మల మిాద శాఖల అధికారులు పాల్గొన్నారు.



మైనింగ్‌ను పరిశీలిస్తున్న మైనింగ్‌శాఖ అధికారులు

## ధాన్యం కొనుగోలులో రైతులను మోసం చేయొద్దు

- కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సూచనలు
- రైతులకు భరోసా ఇచ్చిన అదుపు కలెక్టర్ లింగ్యానాయక్



ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

తాండూరు మేజర్‌న్యూస్ (నవంబర్ 28): ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలులో రైతులను ఏమాత్రం మోసం చేయొద్దని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ నిర్వాహకులకు సూచించారు. గురువారం రోజు తాండూర్ మండలం చెంగోల్ గ్రామ శివారులోని వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని అయన ఆకస్మికంగ తనిఖిచేశారు. అనంతరం వరి ధాన్యం తీసుకొచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. వరి ధాన్యం తూకంలో రైతులను మోసం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అంతేకాకుండా రైతులకు సకాలంలోనే డబ్బులు అందుతాయి అని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యం విక్రయించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో తాహసిల్దార్ తారసింగ్, పలువురు అధికారులు రైతులు ఉన్నారు.

## పరిగి డీఎస్పీని కలిసిన డీవీఎంసీ సభ్యుడు, అంబేడ్కర్ సంఘం నాయకులు



డీఎస్పీ శ్రీనివాస్‌కు డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటాన్ని అందిస్తున్న డీవీఎంసీ సభ్యుడు, అంబేడ్కర్ సంఘం నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 28): పరిగి సర్కిల్ సీఐగా విధులు నిర్వహిస్తూ ఇటీవలే డీఎస్పీగా పదోన్నతి పొందిన శ్రీనివాస్‌ను కొడంగల్ పట్టణానికి చెందిన డిస్ట్రిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కె.దస్తప్ప, అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహిత, ఉద్యమకారుడు రామన్న మాదిగ తదితరులు కలిశారు. గురువారం పరిగి సర్కిల్ కార్యాలయంలో వారు డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు దస్తయ్య, కృష్ణ తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేశిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 28) : శంషాబాద్ మండల పరిధిలోని నర్తూడ గ్రామానికి చెందిన కొర్ర రుక్కమ్మకి ముఖ్యమంత్రి సహాయ నిధి రిలీఫ్ ఫండ్ ద్వారా 60000వేల రూపాయల చెక్కును రాజేంద్ర నగర్ ఎంఎల్ఏ టి.ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల నాయకులు నీరటి రాజు ముదిరాజ్, సందనవెల్లి శ్రీనివాస్, గుండాల విశ్వనాథం, నీరటి అశోక్ ముదిరాజ్, కొర్ర శ్రీను నాయక్ పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న నోడల్ అధికారి ఎన్. శంకర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 28)ః ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా నిరంతరం కృషి చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్ అన్నారు. వికారాబాద్ జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశంలో అయన మాట్లాడుతూ... ఈ విద్యా సంవత్సరానికి సంబందించి అన్ని సబ్జెక్టులలో సిలబస్‌ను త్వరగా పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఉదయం పూట స్టడీ హౌర్స్ నిర్వహించాలని అన్నారు. చురుకైన విద్యార్థులను గుర్తించి ఎంసెట్ మరియు నీట్ ప్రవేశ పరీక్షలకనుగుణంగా శిక్షణ ఇవ్వాలన్నారు. సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ప్రారంభించినందున త్వరగా సిలబస్ ను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం చదువుతూ మొదటి సంవత్సరం బ్యాక్ లాగ్ సబ్జెక్ట్ లు ఉన్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని అన్నారు.తరుచుగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఇంటర్ విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలని అన్నారు షెడ్యూల్ ప్రకారం తరచుగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నిర్వహించిన పరీక్షా ఫలితాలను ఆయన సమీక్షించారు.ఫెయిల్ అయిన విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సందర్భంగా అధిక పాస్ పర్సెంటేజ్ సాదించాలని ప్రిన్సిపాల్స్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు నర్సింహా రెడ్డి, రూపా లక్ష్మి, విజయ కుమార్, బుచ్చి రెడ్డి, సురేశ్వర స్వామి, కుమార స్వామి, స్వర్ణ లత, వెంకటేశ్వర రావు, మాక్బూల్,సీనియర్ అసిస్టెంట్ వినోద్ జూనియర్ అసిస్టెంట్ సలీమా బేగం, ఇందిరమ్మ పాల్గొన్నారు.

# ప్రభుత్వం బాలికల పాఠశాలలో విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ

● ప్రధానోపాధ్యాయురాలు మల్లమ్మ



యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ అభినందనియమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లమ్మ అన్నారు.గురువారం మండలం పరిధిలోని శుభం పత్తి మిల్లు యాజమాన్యం కృష్ణకుమార్ పర్తని ఆధ్వర్యంలో తన వంతు సహాయంగా 176 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసేందుకు వీలుగా ప్లేట్లు అందజేశామన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు మల్లమ్మ మాట్లాడుతూ...మండల కేంద్రంలో బాలికల పాఠశాలల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మహానీయుడు కృష్ణ కుమార్ పర్తని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో పేద విద్యార్థుల కోసం చేయాలని ఆయన సేవలు మరవలేని అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభావతి భూదేవి తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్‌ను సన్మానించిన మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్



తాసిల్దార్ వెంకట్ నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్

శామీర్ పేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీ బాధ్యతలు స్వీకరించిన నర్సింహులు యాదవ్ గురువారం మూడు చింతలపల్లి మండల తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని, మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా తాసిల్దార్‌ను సన్మానించి, రైతుల సంక్షేమానికి మార్కెట్ కమిటీ చురుకుగా పనిచేస్తుందని, ప్రభుత్వ పథకాల అమలుకు అన్ని శాఖలతో కలిసి పనిచేయాలని సూచించారు.రైతుల అభివృద్ధే మా ప్రాధాన్యం అని నర్సింహులు యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో పొన్నాల్ మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్, రామిడి శశిధర్ రెడ్డి, తత్తరి నాగేశ్వర్, దండు సత్తయ్య, కీసరి భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ హాస్టల్ తనిఖీ చేసిన ఎంపీడీవో అనురాధ



నవాబుపేట మేజర్ న్యూస్ (నవంబర్ 28)ః
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నవాబుపేట ఎంపీడీవో అనురాధ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వాసతి గృహాన్ని ఆకాశమార్గతానికి చేశారు. ఈ సందర్భంగా అనురాధ హాస్టల్లో విద్యార్థుల మధ్యాహ్న భోజనం చేస్తున్న పరిశీలించారు. హాస్టల్లో వంటగది కూరగాయలను ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ ప్రకారం సక్రమంగా ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు హాజరు ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ అబ్దుల్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు

# దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అక్రమాలపై దుర్గాప్రసాద్ గౌడ్ ఫిర్యాదు



కీసర, మేజర్‌న్యూస్ః దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అక్రమాలకు సంబంధించిన ఆరోపణలు తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి. సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్ దుందిగల్ల దుర్గాప్రసాద్ గౌడ్ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ విభాగం,టీపీవో అసిస్టెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ), సీడీఎంఏ, విజిలెన్స్, ఏసీబీ, ఎస్వోటీ వంటి శాఖలకు ఫిర్యాదు చేశారు. యు ఎల్ సి మరియు ఆర్ఆర్ యాక్ట్ కింద ఉన్న భూముల్లో భవన నిర్మాణాలకు నిబంధనలు అతిక్రమించి అనుమతులు మంజూరు చేస్తున్నారని, ప్రభుత్వ స్థలాలకు ఆనుకుని ఉన్న సర్వే నెంబర్లు మార్చి అక్రమంగా భవన నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. భవన నిర్మాణ అనుమతుల పేరుతో కోట్లు దండుకుంటున్నట్లు ఆరోపణలలో పేర్కొన్నారు.దుర్గాప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని, అక్రమ ధనార్జనే వారి ధ్యేయమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.



వికారాబాద్ జిల్లా ఎస్పి కార్యాలయాన్ని సందదర్శించిన మల్టీ జోన్ -2 ఐజి సత్యనారాయణ వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 28)ః

# ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన



పోచమ్మ విగ్రహ పున: ప్రతిష్టాపనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 28): కొడంగల్ మండల పరిధిలోని పెద్ద నందిగామ గ్రామంలో పోచమ్మ విగ్రహ పున: ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామస్థులు ఆవుటి మల్లేశం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు బుధవారం అమ్మవారి విగ్రహ ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. గురువారం ఆలయంలో పోచమ్మ విగ్రహాన్ని పున: ప్రతిష్టించారు. గ్రామంలోని మహిళలు, గ్రామస్థులు బోనాలతో అమ్మవారికి ప్రత్యేక నైవేధ్యాలు సమర్పించారు. అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్టాపనతో గ్రామంలో ఆధ్యాత్మికత చోటు చేసుకుంది. విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు సత్యనారాయణరెడ్డి, ఆసిఫ్‌ఖాన్ తదితరులు విగ్రహ పున: ప్రతిష్టాపనలో పాల్గొన్నారు.




పోచమ్మ దేవతకు బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

# పేద ప్రజల చికిత్సలకు ప్రభుత్వం చేయూత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 28):
అనారోగ్య సమస్యలతో బాధపడే పేద ప్రజలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి అన్నారు. గురువారం కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి ఆదేశానుసారం తలారి వెంకటమ్మకు రూ.53వేలు, గొల్ల వెంకటప్పకు రూ.50వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.